# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 02 నవంబరు, 2022.

అనంతపురం జిల్లాలో పొలం పనులకు వెళ్తూ విద్యుత్ ప్రమాదానికి గురై 6 గురు వ్యవసాయ కూలీలు మృతి చెందడం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నది. మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేస్తున్నది. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నది. విద్యుత్ శాఖ నిర్లక్ష్యాన్ని విడనాడి విద్యుత్ తీగల మరమ్మత్తులు తక్షణమే చేపట్టి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నది.

ఈ ఏడాది జూన్ నెలలో శ్రీసత్యసాయి జిల్లాలో అంతకుముందు ప్రకాశం జిల్లాలో కూడా పొలం పనులకు వెళ్తున్న ట్రాక్టరుపై విద్యుత్ తీగెలు పడి మరణించిన సంఘటన మరువకముందే మరలా అలాంటి ప్రమాదమే పునరావృతమైంది. విద్యుత్ స్తంభాలు, తీగెలు సరైన నిర్వహణ లేక ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ప్రభుత్వం, విద్యుత్ శాఖ ట్రూఅప్ ఛార్జీలు, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పేరుతో ప్రజలపై భారాలు మోపడానికి కొత్తదారులు వెతుక్కుంటున్నారే తప్ప విద్యుత్ లైన్ల నిర్వహణకు గాని, ప్రమాదాలను నివారించడానికి తీసుకుంటున్న చర్యలు శూన్యం. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా తగిన నివారణా చర్యలు తీసుకోకపోవడం గర్హనీయం.

ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రమాదాలను నివారించడానికి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలి. నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. గాయపడిన వారికి పూర్తి వైద్య సహాయం ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి